**Telugu**

# The Spoken Word

by

WILLIAM MARRION BRANHAM

# దూత

## (The Messenger)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# దూత

## (The Messenger)

ఏ కాలము కూడా దేవుడు పంపిన దూతను నిజముగా గుర్తించలేదని నా భావము. మొదటి కాలము మాత్రమే ఆ కాలపు వర్తమానికుని గుర్తించినది. పౌలు దానికి దూతగా వున్నాడు. ఆ కాలములో కూడా అతడు దూత అని గుర్తించిన వారు చాలా కొద్దిమంది మాత్రము వుండిరి.

ఇప్పుడు మనము జీవించుచున్న ఈ కాలము చాలా తక్కువ వ్యవధిని కలిగి యుండబోవు చున్నది. అతి వేగముగా సంఘటనలు జరిగిపోవు చున్నవి. కాబట్టి ఈ లవొదికయ సంఘపు దూత ఇక్కడ ఉండవలసి యున్నాడు. బహుశా ఇంకా అతనిని మనము గుర్తించి యుండకపోవచ్చును. కాని అతడు తెలియపరచబడు కాలము తప్పకుండా వచ్చును. ఇప్పుడు నేను దానిని నిరూపించ గలను. ఎందుకనగా అతని పరిచర్యను వివరించు లేఖనము మనకున్నది.

మొదటిగా ఆ దూత ప్రవక్తయై యుండును. అతడు ప్రవక్త యొక్క పనిని కలిగి యుండును. అతడు ప్రవచనాత్మక పరిచర్యను కలిగి యుండును. అది పూర్తిగా వాక్యము మీదనే ఆధారపడి యుండును. ఎందుకనగా ప్రవచనములు గాని దర్శనము గాని ఎల్లప్పుడూ "వాక్య పూర్వకమైనవి" గానే యుండును. అవి ఎల్లపుడూ నెరవేరును. అతడు ప్రవక్తగా బయలుపరచబడును. ఎందుకనగా అంత ఖచ్చితముగా అతడు కలిగి వుండును. అతడు ప్రవక్తగా యుండునను రుజువును ప్రకటన 10:7 లో కనుగొందుము. "ఏడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవు చుండగా దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను." ఈ వచనములో యున్న ఈ వ్యక్తి "దూత" గా పిలువబడుచున్నాడు. కింగ్ జేమ్సు తర్జుమా ప్రకారము దూత అనగా పరలోకములో యుండినది కాదు. ఆరవ బూరను ఊదు దూత. పరలోక

దూతయై యున్నాడు. దానిని ప్రకటన 9:13 లో చూడగలరు. అదే క్రమము గల ఏడవ దూతను ప్రకటన 11:15 లో చూడగలము. ఈ ప్రకటన 10:7 లో ఉన్న ఏడవ దూత మానవుడే. ఇతడు దేవుని యొద్ద నుండి ఒక వర్తమానమును తీసికొని వచ్చును. దేవుడు తన దాసులగు ప్రవక్తలకు ఇచ్చిన మర్మమును సమాప్తము చేయుటకు అతనికి వర్తమానమును మరియు పరిచర్యయు వుండును. ఈ చివరి వర్తమానికుని దేవుడు ప్రవక్తగా చూచును. ఎందుకనగా అతడు ప్రవక్తయై యున్నాడు. మొదటి కాలములో పౌలు ఆలాగే యుండెను. చివరి కాలమునకు కూడా ఒకరుందురు. ఆమోసు 3:6–7. ''పట్టణములో బూరా నాదము వినబడగా భయపడని వాడుండునా? యెహోవా చేయనిది పట్టణములో ఉపద్రవము కలుగునా? ఆయన తన దాసులగు ప్రవక్తలకు బయలుపరచకుండా నిశ్చయముగా ఏదియూ చేయడు.''

యేసు యొక్క ఏడు ఉరుములు అంత్య కాలములోనే బయలు వెళ్ళును. ప్రకటన 10:3–4. ''సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించినప్పుడు ఏడు ఉరుములు వాటి వాటి శబ్దములు పలికెను. ఆ ఏడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగా – ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్ర వేయుము. వాటిని వ్రాయవద్దని పరలోకము నుండి ఒక స్వరము పలుకుట వింటిని.'' ఆ ఉరుములలో ఏమి ఉన్నదో ఎవరికిని తెలియదు. కాని మనకు తెలిసికొనవలసిన అవసరమున్నది. ప్రత్యక్షతను పొందుటకు ప్రవక్త కావలెను. ఎందుకనగా దేవునికి మరియొక మార్గము లేదు. ప్రవక్త ద్వారా మాత్రమే ఆయన తన లేఖన ప్రత్యక్షతలను తెచ్చును. వాక్యము ఎప్పుడును ప్రవక్త ద్వారానే వచ్చెను. ఆలాగే ఇక ముందు కూడా వచ్చును. ఇది దేవుని యొక్క నియమమై యున్నది. వాక్యమును పరిశోధించినపుడు అది మీకు తెలియును. దేవుడు మారని వాడు. ఆయన విధానములు మారవు. ప్రతి కాలములోను ఆయన తన వర్తమానికుని పంపెను. ప్రజలు దేవుని యొక్క క్రమము నుండి తొలగిపోయిరి. వేదాంత పండితులు మరియు ప్రజలు ఇరువురునూ వాక్యము నుండి తొలగి పోయిరి. అపుడు దేవుడు తన ప్రజల కొరకు ఒక ప్రవక్తను పంపును. (వేదాంత

పండితులు కారు) అబద్ధ బోధను ఖండించుటకు, జనులను తిరిగి దేవుని వైపునకు నడిపించుటకును ఆయన ఆలాగున చేయును.

కావును ఏడవ కాల వర్తమానికుని రాకను మనము చూచుచున్నాము. అతడు ప్రవక్తగా యుండును.

ఈ వర్తమానికుడు ప్రకటన 10:7 లో వచ్చుట మాత్రమే మనము చూచుట కాదు గాని వాక్యములో యేసు తిరిగి వచ్చుటకు ముందుగా ఏలీయా వచ్చునని చెప్పబడెను. మత్తయి 17:10. ఏలీయా మొదట రావలెనని శాస్త్రులు ఎందుకు చెప్పుచున్నారని శిష్యులు యేసును అడిగిరి. ఏలీయా నిజముగానే మొదట వచ్చి అన్ని సంగతులను చక్కపరచి వెళ్ళిపోయెనని ఆయన చెప్పెను. మన ప్రభువు యొక్క రాక ముందుగా ఏలీయా తప్పక తిరిగి రావలెను. అతడు వచ్చి సంఘములో సమస్తమును చక్కబెట్టును. మలాకీ 4:5 లో అదే చెప్పబడినది. "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహా దినము రాక మునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టును, పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును." యేసు రాకడకు ముందుగా ఏలీయా తప్పక రావలెననునది నిశ్చయము. అతడు నెరవేర్చవలసిన ఒక ప్రత్యేక పరిచర్య వున్నది. ఆ పరిచర్య మలాకీ 4:6 లోని భాగమై యున్నది. "అతడు పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును." ఇది అతని ప్రత్యేక పరిచర్యయని మనము చెప్పుటకు కారణ మున్నది. ఎందుకనగా ఇంతకు ముందే అతడు అందులోని కొంత భాగమును నెరవేర్చి యున్నాడు "అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టు త్రిప్పెను." ఏలీయా యొక్క పరిచర్య ఇక్కడుండెను. అది బాప్తిస్మమిచ్చు యోహానులో నెరవేరినది. లూకా. 1:17 "మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకు త్రిప్పి ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్ళును గనుక నీకు సంతోషమును మహా

ఆనందమును కలుగును. అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురనెను." యోహాను పరిచర్యలో అదే జరిగెను. తండ్రుల హృదయములు పిల్లల తట్టు తిరిగెను. యేసు ఆ విధముగా చెప్పెను గనుక దానిని మనము ఎరుగుదుము. కాని పిల్లల యొక్క హృదయములు తండ్రుల వైపుకు తిరిగినట్లుగా చెప్పలేదు. అది ఇకపై జరుగవలసి యున్నది. చివరి దినపు పిల్లల యొక్క హృదయములు పెంతెకోస్తు తండ్రుల వైపుకు తిరుగును. యోహాను తండ్రులను సిద్ధపరచెను. యేసు వచ్చి పిల్లలను తన యొద్దకు ఆహ్వానించెను. ఏలీయా యొక్క ఆత్మ ఏ ప్రవక్త మీద వుండునో ఆ ప్రవక్త యేసును ఆహ్వానించుటకు పిల్లలను సిద్ధపరుచును.

బాప్తిస్మమిచ్చు యోహానును ఏలీయాగా యేసు పిలిచెను. మత్తయి 17:12. "ఏలీయా ఇది వరకే వచ్చెను. వారతనిని ఎరుగక తమ కిష్టము వచ్చినట్లు అతని యెడల చేసిరి." యోహానును ఏలీయా అని ఆయన పిలచుటకు కారణమున్నది. ఎందుకనగా ఏలీయా మీద నున్న ఆత్మయే తిరిగి యోహాను మీదికి వచ్చెను. అదే ఆత్మ ఎలీషా మీదికి ఆహాబు రాజు ఏలుబడిలో వచ్చెను. యేసు మరల వచ్చుటకు ముందుగా అదే ఆత్మ మరల ఇంకొకరి మీదికి వచ్చును. అతడు ఒక ప్రవక్తగా యుండును. దేవుని ద్వారా అతడు ఆలాగున బయలుపరచబడును. యేసు స్వయంగా అతనిని బయలుపరచుటకు శరీరధారిగా లేడు గనుక ఆ పనిని పరిశుద్ధాత్మ జరిగించును. (యోహానుకు ఆయన వేరుగా చేసెను) ఈ ప్రవక్త యొక్క పరిచర్యలో గొప్ప అద్భుతములు వెల్లడి యగును. ఒక ప్రవక్తగా ప్రతి ప్రత్యక్షతయు బయలుపరచబడును. ఎందుకనగా ప్రతి ప్రత్యక్షతయు నెరవేరును. అతడు విశ్వాసముతో ఆజ్ఞాపించగా అద్భుతమగు ఆత్మ కార్యముల వెల్లడియగును. అపుడు అతనికి దేవుడిచ్చిన వర్తమానము అందించబడును. అతడు వాక్యమును బోధించి జనులను సత్యము యొద్దకు తీసికొని వచ్చును. దేవుని యొక్క నిజమగు శక్తిని వెల్లడి చేయును కొందరు పొందురు. కాని ఎక్కువమంది ఆచారముల వైపు పరుగిడి అతనిని నిరాకరించెదరు.

ప్రకటన 10:7 లోని ఈ ప్రవక్తయగు వర్తమానికుడు మలాకీ 4:5–6 లో యున్న వాని వలెనె యుండును. సహజముగానే అతడు ఏలీయా మరియు

యోహానుల వలె యుండును. వారిరువురును ఆనాటి అంగీకారము పొందిన మత పాఠశాలల ఆచారములను త్రోసివేయుదురు. ఇద్దరును అరణ్యములో నివసించిరి. వారిద్దరును "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అను దానిని పొంది నప్పుడే వెలుపలకు వచ్చిరి. దేవుని యొద్ద నుండి సూటియగు ప్రత్యక్షతను పొందిరి. వారిద్దరును వారి వారి దినమున ఉండిన మత క్రమములను, నాయకులను దుయ్యబట్టిరి. అంత మాత్రమే కాదు గాని చెడిపోయిన వారినందరిని, చెరుపు వారి నందరినీ వారు దుయ్యబట్టిరి. గమనించుడి. ఇద్దరును నీతి లేని స్త్రీలను మరియు వారి విధానములను ఖండించి వారికి విరోధముగా ప్రవచించిరి. యెజెబెలునకు విరోధముగా ఏలీయా లేచెను. ఫిలిప్పు భార్యయగు హేరోదియకు వ్యతిరేకముగా యోహాను లేచెను.

వారు పేరు ప్రతిష్టలు పొందక పోయినప్పటికిని దేవుని చేత బయలుపరచ బడిరి. యోహానును యేసు దృఢపరచెను. యేసును పరిశుద్ధాత్మ దృఢపరచెను. ఇతనిని అన్నిటి కన్న ముందుగా ఆత్మ దృఢపరచెనని మనము తెలిసికొనగలము. ఆతని జీవితములో శక్తి గల కార్యములు బయలుపడు చుండెను. అందులో ఏదియు సంశయము లేదు. మరెక్కడను అట్టివి కనబడవు. యేసు అతనిని దృఢపరచెను. యోహానును ఆయన దృఢపరచెను. యేసు వచ్చునట్లుగా యోహాను సాక్ష్యమిచ్చెను. కాబట్టి ఇతడునూ యోహాను వలెనె యేసు రాకడకు సాక్షిగా యుండును. ఆయన రెండవ రాకడకు ముందుగా మార్గము సిద్ధపరచుటకు ఇతడు వచ్చినట్లు క్రీస్తు రాకడయే నిరూపణ చేయును. ఇదియే చివరి రుజువు. మలాకీ 4 లోని ప్రవక్త నిశ్చయంగా ఇతడే. ఎందుకనగా అన్యుల కాలాంతమునకు యేసే స్వయంగా ప్రత్యక్షమగును. ఆయనను నిరాకరించిన వారికి ఇక అవకాశముండదు.

ఈ చివరి దినపు ప్రవక్తను గూర్చి ఇంకా తేటగా మనము చూడవలెనన్నచో ప్రత్యేకముగా మత్తయి 11:12 లోని ప్రవక్తను గమనించుడి. అతడు బాప్తిస్మమిచ్చు యోహాను. మలాకీ 3:1 లో చెప్పబడిన వాడును ఇతడే. "ఇదిగో నాకు ముందుగా నా దూతను పంపుచున్నాను. అతడు నాకు మార్గము సిద్ధపరచును. మీరు వెదకు చున్న ప్రభువు అకస్మాత్తుగా తన ఆలయములో ప్రత్యక్షమగును. ఆయనే నిబంధన

దూత. ఆయన యందు మీరు ఆనందించెదరు. ఇదిగో! ఆయన వచ్చునని సైన్యముల కధిపతియగు యెహెూవా సెలవిచ్చుచున్నాడు" మత్తయి 11:1-12. "యేసు తన పండ్రెండు మంది శిష్యులకు ఆజ్ఞాపించుట చాలించిన తరువాత వారి పట్టణములలో బోధించుటకును ప్రకటించుటకును అక్కడ నుండి వెళ్ళిపోయెను. క్రీస్తు చేయుచున్న కార్యములను గూర్చి యోహాను చెరసాలలో విని రాబోవువాడవు నీవేనా, మేము మరియొకని కొరకు కనిపెట్ట వలెనా? అని ఆయనను అడుగుటకు తన శిష్యుల నంపెను. యేసు వారిని చూచి – మీరు వెళ్ళి విన్న వాటిని, కన్నవాటిని యోహానుకు తెలుపుడి. గ్రుడ్డి వారు చూపు పొందుచున్నారు. కుంటి వారు నడుచు చున్నారు. కుష్ఠ రోగులు శుద్ధులగు చున్నారు. చెవిటి వారు వినుచున్నారు. చనిపోయిన వారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది. మరియు నా విషయమై అభ్యంతరపడని వాడు ధన్యుడని యుత్తర మిచ్చెను. వారు వెళ్ళి పోవుచుండగా యేసు యోహానును గూర్చి జన సమూహములతో ఈలాగు చెప్పసాగెను. మీరేమి చూచుటకు అరణ్యము లోనికి వెళ్ళితిరి? గాలికి కదలుచున్న రెల్లునా? మరి ఏమి చూడ వెళ్ళితిరి? సన్నపు బట్టలు ధరించుకొన్న మనుష్యునా? ఇదిగో – సన్నపు బట్టలు ధరించుకొనువారు రాజ గృహములలో ఉందురు గదా? మరి ఏమి చూడ వెళ్ళితిరి? ప్రవక్తనా? అవును గాని ప్రవక్త కంటె గొప్ప వానినని మీతో చెప్పుచున్నాను. ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను. అతడు నీ ముందు నీ మార్గమును సిద్ధపరచును. అని యెవని గూర్చి వ్రాయబడెనో అతడే ఈ యోహాను. స్త్రీలు కనిన వారిలో బాప్తిస్మమిచ్చు యోహాను కంటె గొప్పవాడు పుట్టలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. అయినను పరలోక రాజ్యములో అల్పుడైన వాడు అతని కంటె గొప్పవాడు." ఇది ముందుగానే జరిగి పోయినది. అది సంభవించి సమాప్తమయినది. కాని ఇపుడు మీరు మలాకీ 4:1–6 లో ఉన్న దానిని గమనించుడి. "ఏలయనగా నియమింపబడిన దినము వచ్చుచున్నది. కొలిమి కాలునట్లు అది కాలును. గర్విష్ఠు లందరును దుర్మార్గు లందరును కొయ్యకాలు వలె ఉందురు. వారిలో ఒకనికిని వేరైనను చిగురైనను లేకుండ రాబోవు దినము అందరిని కాల్చి వేయునని సైన్యములకు అధిపతియగు యెహెూవా సెలవిచ్చుచున్నాడు. అయితే నా నామ మందు భయ

భక్తులు గల వారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును. అతని రెక్కలు ఆరోగ్యము కలుగుజేయును. గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడలు గంతులు వేయునట్లు గంతులు వేయుదురు. నేను నియమింపబోవు దినమున దుర్మార్గులు మీ పాదముల క్రింద ధూళి వలె ఉందురు. మీరు వారిని అణగద్రొక్కుదురని సైన్యములకు అధిపతి యగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. హోరేబు కొండ మీద ఇశ్రాయేలీయు లందరి కొరకై నేను నా సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించిన ధర్మ శాస్త్రమును దాని కట్టడలను, విధులను జ్ఞాపకము చేసికొనుడి. యెహోవా నియమించిన భయంకర మైన ఆ మహా దినము రాక మునుపు నేను ప్రవక్తయగు ఏలియాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి, దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయము లను పిల్లల తట్టును, పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును.'' చూడండి. ఈ ఏలీయా వచ్చిన వెంటనే భూమి అగ్ని ద్వారా శుభ్రపరచబడును. దుర్మార్గులు దహింపబడి ధూళిగా మారెదరు. అయితే ఇది యోహాను కాలములో జరుగలేదు. (ఆనాటి ఏలీయా) దేవుని యొక్క ఆత్మ ఆ వర్తమానికుని యొక్క రాకను గూర్చి ప్రవచించెను. మలాకీ 3:1. (యోహాను) తన ముందున్న ప్రవచనాత్మక వచనమును ఎత్తి చూపించు చున్నాడు. యెషయా 40:3 లో దాదాపు మూడు శతాబ్ధములలో రానున్న దానిని గూర్చి చెప్పెను. ''అరణ్యములో కేక వేయుచున్న ఒకని శబ్దము. యెహోవా కొరకు మార్గము సిద్ధపరచుడి. మన దేవునికి ఎడారిలో రాజ మార్గము సరాళము చేయుడి.'' ఇపుడు యోహాను పరిశుద్ధాత్మ ద్వారా యెషయా మరియు మలాకీలో వున్న దానిని ఎలుగెత్తి చెప్పెను. మత్తయి 3:3.''ప్రవక్తయగు యెషయా ద్వారా పలుకబడిన వాడితడే. అరణ్యములో కేకవేయుచున్న ఒకని శబ్దము. ప్రభువు యొక్క మార్గము సరాళము చేయుడి. ఆయన త్రోవలను తిన్ననివిగా చేయుడి.'' ఈ లేఖనములను బట్టి మలాకీ 3 లోని వాడు యోహాను అని మనము తేటగా చూడగలము. మలాకీ 4 లోని ప్రవక్త యోహాను కాదు. యోహాను మీదను, ఈ చివరి దినపు ప్రవక్తయగు వాని మీదను ఒకే ఆత్మ, అనగా ఏలీయా యొక్క ఆత్మ నిశ్చయముగా ఉండును.

మలాకీ 4. మరియు ప్రకటన 10:7 లోని ఈ వర్తమానికుడు రెండు కార్యములను చేయనై యున్నాడు. ఒకటి : మలాకీ 4 ప్రకారము అతడు పిల్లల హృదయములను తండ్రుల వైపుకు త్రిప్పును. రెండు : ప్రకటన 10 లోని ఏడు ఉరుముల యొక్క మర్మములను బయలుపరచును. అవి ఏడు ముద్రలలో యుండిన ప్రత్యక్షతలే. ఈ మర్మముగా నున్న సత్యములను దైవ సంబంధముగా ప్రత్యక్షపరచును. పిల్లల యొక్క హృదయములను పెంతెకోస్తు తండ్రుల వైపునకు త్రిప్పును. అక్షరాలా ఇది నిజము.

కాని దీనిని కూడా ఆలోచించుడి. ఈ ప్రవక్తయగు వర్తమానికుడు తన స్వభావములోను. వైఖరిలోను ఏలీయాను, యోహానును పోలి యుండును. ఈ ప్రవక్తయగు వర్తమానికుని యొక్క దినములలోని జనులు ఆహాబు దినముల లోని, యోహాను దినములలోని జనుల వలెనె యుందురు. పిల్లల యొక్క హృదయములు మాత్రమే త్రిప్పబడును, వారు మాత్రమే విందురు. ఆహాబు దినములలో 7,000 మంది నిజమగు ఇశ్రాయేలీయులు ఉండిరి. యోహాను దినములలోను, కొద్దిగానే యుండిరి. ఆ రెండు కాలములలో యుండిన సమూహములు విగ్రహారాధన అను జారత్వములో యుండినవి.

లవొదికయ ప్రవక్త వర్తమానికునికిని, యోహానుకును మధ్య గల మరియొక పోలికను నేను చూపించగోరుచున్నాను. యేసు మొదటి రాకకు ముందుగా ఈ ప్రవక్త వర్తమానికుడగు యోహాను ఉండెను. యోహాను దినములలోని ప్రజలు అతనిని మెస్సీయ అని తప్పుగా అర్థము చేసికొనిరి. యోహాను 1:19-20. "నీవెవడవని అడుగుటకు యూదులు యెరూషలేము నుండి యాజకులను, లేవీయులను యోహాను వద్దకు పంపినప్పుడు అతడిచ్చిన సాక్ష్యమిదే. అతడు ఎరుగుననక ఒప్పుకొనెను. క్రీస్తును కానని ఒప్పుకొనెను." ఇపుడు ఈ చివరి దినపు ప్రవక్త వర్తమానికుడు ప్రభువు యెదుట అట్టి శక్తినే కలిగి యుండెను. అతనిని ప్రభువైన యేసు అని జనులు అపార్థము చేసికొను అవకాశము గలదు. (అంత్య కాలములో ప్రపంచములో ఒక ఆత్మ యుండును. అది కొందరిని మోసము చేసి దీనిని

నమ్మకుండునట్లు చేయును. మత్తయి 24:23 – 26. ఆ కాలమందు ఎవడైనను – ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు అని చెప్పిన యెడల నమ్మకుండి. అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసబరచుటకై గొప్ప సూచక క్రియలను, మహత్కార్యములను కనబరచెదరు. ఇదిగో, ముందుగా నేను మీతో చెప్పి యున్నాను. కాబట్టి ఎవరైనను – ఇదిగో అరణ్యములో ఉన్నాడని మీతో చెప్పినను వెళ్ళకుడి – ఇదిగో లోపలి గదిలో ఉన్నాడని చెప్పినను నమ్మకుడి.) “మీరు దానిని నమ్మరాదు. అతడు యేసు క్రీస్తు కాడు. అతడు దేవుని కుమారుడు కాడు. అతడు సహోదరులలో ఒకడు. ఒక ప్రవక్త. ఒక దూత. ఒక దేవుని దాసుడు. యోహాను కంటె గొప్ప ఘనతను అతనికి ఆపాదించవలసిన అవసరత లేదు. యోహాను ఇట్లు చెప్పెను. “నేను ఆయనను కాదు. కాని ఆయన నా వెనుక వచ్చుచున్నాడు.”

ఈ లవొదికయ సంఘ కాల వర్తమానికుని గూర్చిన భాగమును ముగించుటకు ముందుగా ఈ రెండు ఆలోచనలను మనము తీవ్రంగా యోచించ వలెను. మొదటిగా ఈ కాలమునకు ఒక ప్రవక్త దూతగా ఉండును. ప్రకటన 10:7 లో ఇట్లు చెప్పెను. “అతడు (ఏక వచనము) పలుకు దినములలో” ఒకే సమయములో ఇద్దరు పెద్ద ప్రవక్తలను దేవుడు తన ప్రజలకు ఇచ్చుట ఏ కాలములోను జరుగ లేదు. ఆయన హనోకును ఇచ్చెను. (ఒక్కడే). నోవహును ఇచ్చెను. (ఒక్కడే) మోషేను ఇచ్చెను. (ఒక్కడు మాత్రమే వాక్యమును కలిగి యుండెను. ఇతరులు ప్రవచించిరి) బాప్తిస్మమిచ్చు యోహాను ఒక్కడే. ఈ చివరి దినములో ఒక ప్రవక్త మాత్రమే యుండును. (ఒక ప్రవక్తిని కాదు – ఈ కాలములో మగవారి కంటె ఎక్కువ మంది స్త్రీలు దేవుని యొక్క ప్రత్యక్షత తమ యొద్దకు వచ్చినదని చెప్పుకొందురు.) కాని అతడు (ప్రవక్త) అంత్య కాల జనులకు మర్మములను బయలుపరచునని, పిల్లల యొక్క హృదయములను తండ్రుల వైపునకు త్రిప్పునని తప్పిపోని దేవుని వాక్యము చెప్పు చున్నది. ఒక సామూహిక ప్రత్యక్షత ద్వారా దేవుని యొక్క ప్రజలు ఒకటవుదురని చెప్పువారు కొందరున్నారు. ఆ మాటను నేను సవాలు చేయుచున్నాను.

అది అర్థము లేని విలువ లేని మాటగా ప్రకటన 10:7 యెదుట వున్నది. ఈ చివరి కాలములో జనులు ప్రవచించరని నేను చెప్పుట లేదు. వారి పరిచర్యలు సరియైనవే కావచ్చును. పౌలు దినములలో యున్నట్లుగానే ప్రవక్తలు లేరని కాదు గాని, ఆ దినములలో అగబు అను ప్రవక్త కరవు వచ్చునని ప్రకటించెను. అది నాకు సమ్మతమే. కాని వాక్యము యొక్క తప్పిపోని రుజువును బట్టి నేను దీనిని కాదనుచున్నాను. అందరి కంటె గొప్పవాడగు ప్రవక్తయగు వర్తమానికుడు యుండును. వాక్యములోని మర్మములను అతడు మాత్రమే బయలుపరచును. పిల్లల హృదయములను తండ్రుల వైపు త్రిప్పు పరిచర్యను అతడు కలిగి యుండును. "యెహోవా ఆలాగు సెలవిచ్చుచున్నాడు" తప్పిపోని తన వాక్య ప్రమాణమును బట్టి నిలుచును. నిలచి – బయలు పడును. ఈ కాలమునకు ఒక ప్రవక్తయగు వర్తమానికుడు ఉండును. మానవ నడవడిని పోలి యుండును. ఎక్కడయితే ఎక్కువ మంది మనుష్యులుందురో అక్కడ ఏకాభిప్రాయము ఉండదు. గొప్ప ఉపదేశము తక్కువ విషయములను మాత్రమే వారు పట్టుకొని యుందురు. తప్పిపోని శక్తిని కలిగియుండు వ్యక్తి ఈ చివరి కాలములో పునరుద్ధరణను తీసికొని రావలసి యున్నాడు. ఎందుకనగా ఈ చివరి కాలము పవిత్రమైన దేవుని వాక్య వధువును బయలుపరచవలసి యున్నది. దాని అర్థ మేమనగా మనకు మరొకసారి ఉన్నది ఉన్నట్టుగా వాక్యము అనుగ్రహించబడును. పౌలు దినముల వలె పరిపూర్ణముగా గ్రహించబడును. దానినెవరు కలిగి యుందురో మీకు చెప్పెదను. ప్రవక్త ద్వారానే అది పూర్తిగా బయలుపరచబడును. హనోకు దినములు మొదలుకొని ఈ దినము వరకు ఎన్నడూ బయలుపరచబడనంత తేటగా అది బయలుపరచబడును. ఏ కాలములోనూ ఏ ప్రవక్తయూ ఆలాగు బయలు పరచ లేదు. మూలరాయియగు ప్రవచనాత్మక పరిచర్యను కలిగి యుండ వలసిన అవసరము ఈతనికి ఉండును. దానిని దేవుడు అతనికి చూపించును. అతడు స్వయంగా ఏమియూ చెప్పుకోనవసరము లేదు. సూచనల యొక్క స్వరము ద్వారా దేవుడాయన కొరకు మాట్లాడును. ఆమేన్.

మన హృదయములలో ముద్రింపబడవలసిన రెండవ ఆలోచనను చూడండి. ఏడు సంఘ కాలములు క్రీస్తు విరోధి ఆత్మతో ప్రారంభమై యున్నవి. అదే విధంగా పరిశుద్ధాత్మయు అక్కడ ఉండి నిత్యమూ ఆశీర్వదించు చుండెను. I యోహాను 4:1 "ప్రియులారా, ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవునికి చెందినదో కాదో పరిశోధించుడి. ఎందుకనగా అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్ళి యున్నారు." దానిని మీరు గమనించారా? అబద్ధ ప్రవక్తలతో క్రీస్తు విరోధి యొక్క ఆత్మ గుర్తించబడినది. అబద్ధ ప్రవక్తలతో ఈ కాలములు వచ్చి యున్నవి. అబద్ధ ప్రవక్తలతోనే అవి గతించును. ఒక నిజమగు అబద్ధ ప్రవక్త యుండును. అతనిని గూర్చి ప్రకటనలో ముందే చెప్పబడినది. కాని ఇపుడు వాని కంటె ముందుగానే చాలామంది అబద్ధ ప్రవక్తలు ప్రత్యక్షమగు చున్నారు. మత్తయి 24:22–26. ఆ కాలమందు ఎవడైనను – ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు. అక్కడ ఉన్నాడు అని చెప్పిన యెడల నమ్మకుడి. అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనబరచెదరు. ఇదిగో ముందుగా నేను మీతో చెప్పి యున్నాను. కాబట్టి ఎవరైనను – ఇదిగో అరణ్యములో ఉన్నాడని మీతో చెప్పినను వెళ్ళకుడి. ఇదిగో – లోపలి గదిలో ఉన్నాడని చెప్పినను నమ్మకుడి. 2 పేతురు 2:1-2. "మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో యుండిరి. అటువలెనె మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసి కొనుచు నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను అనుసరించి నడతురు. వీరిని బట్టి సత్య మార్గము దూషింప బడును." 2 తిమోతీ 4:3–4 ఎందుకనగా జనులు హిత బోధను సహించక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసికొని సత్యమునకు చెవినియ్యక కల్పనా కథల వైపునకు తిరుగు కాలము వచ్చును. I తిమోతీ 4:1. "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధ యందును లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు."

"వాక్యమునకు వెలుపట యుండువాడు అబద్ధ ప్రవక్తయని అన్ని సందర్భములలోను చెప్పబడి యున్నది. క్రీస్తు విరోధి యనగా వాక్య విరోధియని మీకు చూపించి యున్నాను." కావున ఈ అబద్ధ ప్రవక్తలు వచ్చి వాక్యమును వంకర చేయుదురు. తమ స్వంత దయ్యపు విధానములకు సరిపడునట్లుగా అర్థము చెప్పెదరు. ఇతరులను తప్పు త్రోవ పట్టించిన వారు చివరికి తామే భయములో చిక్కుకొని పోవుటను మీరు ఎప్పుడైనా గమనించారా? తాము చేయమన్న దానిని చేయకుండా జనులు వెళ్ళిపోవుచున్నపుడు వారిని నాశనము వెంబడించును. వారు అబద్ధ ప్రవక్తలు. ఎందుకనగా నిజమగు ప్రవక్త వాక్యము యొద్దకు నడిపించుచు, యేసు క్రీస్తు యొక్క జనులను కట్టును. తనకు భయపడుమని గాని లేక తాను చెప్పినది చేయమని గాని చెప్పుడు. వాక్యము చెప్పుచున్న దానికి భయపడుడని ఆయన చెప్పును. గమనించుడి. వీరు యూదా వలె డబ్బు కొరకు అమ్ముడు పోయెదరు. నీకున్న దానినంతటిని అమ్ముటకు వారు చూచెదరు. వారి ప్రణాళికలకు, వారి స్వంత కార్యములకు ఇమ్మని కోరుదురు. వాక్యము కంటె ఎక్కువగా వారు చందాలను గూర్చి మాట్లాడుటకు ఎక్కువ సమయము తీసికొందురు. వరములను ధన సంపాదనకై ఉపయోగించెదరు. ఇది చాలా గొప్ప పొరపాటు. వారాలాగు ధనమును పోగు చేయుదురు. వాక్యమును అలక్ష్యము చేయుదురు. ఇది దేవుని కార్యమని యందురు. ప్రజలు వారి యొద్దకే వెళ్ళెదరు. వారితో ఏకమై, వారిని బలపరచుచు వారినే నమ్ముదురు. అది మరణ మార్గమని వారికి తెలియదు. శరీర సంబంధులగు అనుకరణ చేయువారితో దేశము నిండి యున్నది. ఆ చివరి దినమున వారు ఆ ప్రవక్తయగు వర్తమానికుని అనుకరించుటకు ప్రయత్నము చేయుదురు. స్కెవ యొక్క ఏడుగురు కుమారులు పౌలును అనుకరించుటకు ప్రయత్నించిరి. గారడీ వాడగు సీమోను, పేతురును అనుకరించ ప్రయత్నించెను. వారి యొక్క అనుకరణలు శరీర సంబంధ మైనవి. నిజమగు ప్రవక్త కార్యములను వారు చేయలేరు. ఉజ్జీవము అయిపోయినదని అతడు చెప్పిన వెంటనే వారందరూ ఏకమై గొప్ప ప్రత్యక్షతను మేము పొంది యున్నామని చెప్పుకొందురు. అది ఎంతో నిజమయినదని చెప్పెదరు. దేవుడు గొప్ప వాటిని, అద్భుతమగు వాటిని జనుల మధ్య చేయునని వారు చెప్పెదరు. ప్రజలు

నిజమేనని వారిని వెంబడించెదరు. చివరి దినపు వర్తమానికుడు వేదాంత పండితుడు కాదని ఒప్పుకొందురు. అయితే అతని మాట మాత్రము వినవద్దని చెప్పెదరు. వర్తమానికుని కార్యములను వీరు చూపించ లేరు. ఆ చివరి దినపు ప్రవక్త వలె వారు దేవుని యొక్క ప్రత్యక్షతను పొందలేరు. కాని వారు గొప్ప డంబపు మాటలు పలుకుదురు. ప్రపంచ వ్యాప్తంగా వారికి గల పలుకుబడిని బట్టి, జనులను వారు హెచ్చరించి అతని మాటలను వినకుండునట్లు చేయుదురు. అతడు (ఆ వర్తమానికుని) అబద్ధమును బోధించు చున్నాడని వారందురు. అక్షరాలా వారు తమ తండ్రులగు పరిసయ్యుల వలెనె యున్నారు. వారు అపవాది సంబంధులు. యోహాను మరియు యేసు ఇద్దరును అబద్ధమును చెప్పిరనిరి.

ఈ అబద్ధ ప్రవక్తలు నిజ ప్రవక్తకు విరోధముగా లేచి అతని ఉపదేశమును ఎందుకు అడ్డగించెదరు? ఎందుకనగా వారు తమ పితరుల వలె ఖచ్చితముగా చేయు చున్నారు. అహాబు దినములలో వారు మీకాయాకు విరోధముగా లేచిరి. వారు నాలుగు వందల మందిమై యుండి అందరును ఏకాభిప్రాయము కలిగి ఉండిరి. వారందరూ ఒకే మాట పలుకుచు జనులను మోసము చేసిరి. కాని ఒక ప్రవక్త మాత్రము (కేవలము ఒక్కడు) నిజమైన వాడు. మిగిలిన వారందరూ అబద్ధికులై యుందురు. ఎందుకనగా దేవుడు తన ప్రత్యక్షతను ఒక్కనికి మాత్రము అప్పగించెను.

అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి. ఎందుకనగా వారు క్రూరమైన తోడేళ్ళు.

దీనిని గూర్చి ఇంకను మీకు ఏదయినా సందేహమున్నచో దేవునిని అడుగుము. తన ఆత్మతో నిన్ను నింపి నడిపించమని కోరుము. ఎందుకనగా ఏర్పరచబడిన వారు మోసపర్చబడరు. దానిని మీరు గ్రహించారా? నిన్ను ఏ మానవుడును మోసము చేయజాలడు. పౌలు అబద్ధపు మార్గములో యుండినచో ఏర్పరచబడిన వారిని మోసము చేయలేక యుండును. మొదటి ఎఫెసు కాలములో ఏర్పరచబడిన వారు మోసపర్చబడలేదు. ఎందుకనగా వారు అబద్ధ ప్రవక్తలను, అపోస్తలులను పరీక్షించి.

వారిని అబద్ధికులని కనుగొని వెలుపలకు పంపి వేసిరి. హల్లెలూయా! ఆయన గొర్రెలు ఆయన స్వరమును వినును. ఆయనను అవి వెంబడించును. ఆమేన్. దానిని నేను నమ్ముచున్నాను.

# "ఆత్మ యొక్క చివరి హెచ్చరిక"

## (The Last Warning Of The Spirit)

ప్రకటన 3:22 "సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినును గాక."

ఇది చివరి హెచ్చరికగా ఉన్నది. మరొకటి ఇక ఉండబోదు. సింహాసన గది అమర్చబడినది. పనిరెండు పునాదులు వెయబడినవి. బంగారు వీధులు వేయబడినవి. గొప్ప వజ్రముల తలుపులు ఎత్తబడి కీళ్ళకు బిగించబడినవి. "పిరమిడ్" వలె చక్కగా మహిమలో నిలువబడి యున్నది.

ఆమెను సిద్ధపరచిన పరలోకపు జీవులు శ్వాస, నిశ్వాసలు లేక గమనించు చున్నారు. ఆమె భూసంబంధము కాని మహిమతో ప్రకాశించి ప్రజర్విల్లు చున్నది. ఆమె అందము యొక్క ప్రతి వైపు "యేసు" ప్రేమను, ఆశ్చర్య కృపను గాథగా చెప్పుచున్నది. ఒక సిద్ధపరచబడిన ప్రజల కొరకు సిద్ధపరచిన పట్టణముగా వున్నది. ఆమె యొక్క నివాసుల కొరకు ఆ పట్టణము వేచి యున్నది. అతి త్వరలో వారు సంతోషముతో దాని వీధులలో సమకూడనై యున్నారు. నిజమే. అది చివరి పిలుపుగా ఉన్నది. ఆత్మ మరో కాలములో మాట్లాడదు. కాలములు ముగిసినవి.

దేవునికి వందనములు. ఈ ఘడియలో ఈ కాలము ఇంకనూ ముగియలేదు. ఆయన, ఇంకనూ విజ్ఞాపన చేయుచునే ఉన్నాడు. తన విజ్ఞాపన ఆత్మకు చెందిన వారి ఆత్మీయ చెవులకు మాత్రము కాదు గాని, ఒక ప్రవక్త మరలా ఈ భూమిపై ఉన్నందున మరొకసారి దేవుడు పౌలునకు బయలుపరచినట్లు ఏడవ దూత దినములలో లవొదికయ కాలమందును పౌలునకు బయలుపడినట్లే ఆ దూత యను దేవుని మర్మములు బయలుపడెను. ఆ ప్రవక్తను అతని నామములో ఎందరు అంగీకరించుదురో వారు ఆ ప్రవక్త సేవ యొక్క ఫలితమును పొందుదురు. ఆయనను

వినువారు ఆశీర్వదించబడి, ప్రకటన 22:17 లో చెప్పిన ప్రకారము ఈ చివరి దినములోకి 3 వధువులో భాగమగుదురు. "ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు." నైసియాలో భూమిలో పడిన గోధుమ గింజ (గోధుమ వధువు) మరలా నిజ వాక్యమునకు తిరిగి వచ్చును. ఎల్లప్పుడు దేవునికి స్తోత్రములు. అది నిజము. ఈ చివరి కాలములో కనబడు ప్రవక్త అధికార పూర్వముగా చెప్పునది వినుడి. దేవుని నుండి ఆయన దేనిని చెప్పునో దానినే వధువు చెప్పును. ఆత్మయు, ప్రవక్తయు, వధువును ఒకే దానిని పలుకుదురు. ముందుగా వాక్యములో చెప్పబడిన దానినే వారు ఇప్పుడు చెప్పుచున్నారు. "దాని నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి" ఈ పిలుపు బయటకు వెళ్లినది, వెళ్లుచూ ఉన్నది. ఎంత కాలము ఈ శబ్దము పిలచునో, అది మనకు తెలియదు. కాని అది ఎంతో కాలముండదని మనకు తెలియును. ఇది చివరి కాలమై యున్నది.

"సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినును గాక" యని ఆత్మ మాట్లాడు చున్నది. అస్తమించు సూర్యుడు సంఘ కాలముల నిత్యత్వమునకు మరుగై పోవుచున్నాడు. అప్పుడు అంతయు ముగియును. మరలా వచ్చుటకు అది ఎక్కువ ఆలస్యమైనది. దేవుడు తన ఆత్మతో ఈ క్రమము నందు నిన్ను సంధించు చున్నాడు. నీ జీవితమును ఆయనకు ఇమ్ము. ఆయన తన ఆత్మ ద్వారా నిత్య జీవము దయ చేయును.

❀ ❀ ❀

**S. దానియేల్ సంపత్ కుమార్**
**డోర్ నెం: 147, తిరునిలై కాలని,**
**విచూర్ పోస్ట్, చెన్నై-600103**




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*

*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260